నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

బుధవారం 25 అక్టోబర్ 2023
WEDNESDAY, OCTOBER 25, 2023

HYDERABAD

పేజీలు : 16
PAGES




## సింధూర కేళి

12

హైదరాబాద్ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో మంగళవారం దశమి సందర్భంగా ఎన్టీఆర్ స్టేడియంలో సంప్రదాయ సంబురంలో మహిళలు




కేన్స్ సెమికాన్ పరిశ్రమ నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ప్రతినిధులు

# ఎలక్ట్రానిక్ హబ్ @కొంగరకలాన్

సెంటర్ స్ప్రెడ్‌లో..

- రంగారెడ్డి జిల్లాకు మరో ఎలక్ట్రానిక్ పరిశ్రమ
- ఫాక్స్‌కాన్ తరహాలో కొంగరకలాన్‌లో కేన్స్ సెమికాన్
- రూ.3000కోట్లతో స్థాపించనున్న కంపెనీ
- త్వరలో ఎలిమినేడులో మరో ఎలక్ట్రానిక్ పరిశ్రమ

రంగారెడ్డి జిల్లాలోని కొంగరకలాన్ ఎలక్ట్రానిక్ హబ్‌గా మారనున్నది. కలెక్టరేట్ సమీపంలో ఇప్పటికే చైనాకు చెందిన ప్రతినిధులు రూ.4,634 కోట్లతో ఫాక్స్‌కాన్ సంస్థను ఏర్పాటు చేయగా, రూ.3000కోట్ల పెట్టుబడితో బెంగళూరుకు చెందిన పారిశ్రామిక వేత్తలు కేన్స్ సెమికాన్ అనే మరో ఎలక్ట్రానిక్ సంస్థను ప్రారంభించారు. మంగళవారం టీఎస్ఐఐసీ ఎండీ వెంకటనర్సింహారెడ్డి, రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్ర చౌహాన్‌తో కలిసి భూమిపూజ చేశారు. త్వరలోనే ఎలిమినేడులోనూ మరో ఎలక్ట్రానిక్ సంస్థ ఏర్పాటు కానున్నది. కేన్స్ సెమికాన్ పరిశ్రమలో అనేకరకాల ఎలక్ట్రానిక్ పరికరాలను తయారు చేయనున్నారు. ఇప్పటికే కంపెనీల ఏర్పాటు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి లభిస్తుండగా, కేన్స్ సెమికాన్‌లో వెయ్యి మందికి పైగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

*- ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 24*

## కష్టపడ్డ.. పాలమ్మిన..



మంత్రి మల్లారెడ్డి తాను 1980 – 81లో స్కూటర్‌పై పాలు అమ్మిన జ్ఞాపకాలను గుర్తు చేశారు. దసరా రోజున శమీ పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తాను పాలమ్మిన స్కూటర్‌పై మైదానంలో చక్కర్లు కొట్టారు.

*- మేడ్చల్, అక్టోబర్24(నమస్తే తెలంగాణ)*



## సాధారణ ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు

- చెక్‌పోస్టుల వద్ద తనిఖీలలో జాగ్రత్త
- కేంద్ర బలగాలతో కలిసి పని చేయండి
- నగర పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య
- కేంద్ర బలగాల సమన్వయ సమావేశం

IV



పండుగ ఎఫెక్ట్: మంగళ వారం మధ్యాహ్నం నిర్మానుష్యంగా కనిపించిన ఎల్‌బీ నగర్ చౌరస్తా

## ఐటీ కారిడార్‌లో పోటీకి భయం



- అయోమయంలో ప్రతిపక్ష పార్టీలు
- అభ్యర్థులను ప్రకటించలేక సతమతం
- కొత్త వారొస్తారేమోనని ఆశావహుల ఆందోళన

సెంటర్ స్ప్రెడ్‌లో..